# మరణావస్థ

త్రిపురనేని గోపీచంద్ గారు

ఆమెకు జబ్బుగా ఉన్నప్పుడు నేను మా అమ్మను చూడడానికి బయలుదేరి మాకష్టాలకు దేవుణ్ణి నోటికివచ్చినట్లు తిట్టాను ఆరోజు ఆమెకు కొంచంకులాసాగా ఉన్నది. ఇకఆరోజు మొదలుకొని ఎప్పుడు ఆమెను చూట్టానికి బయలుదేరినా దేవుణ్ణి అమోఘంగా తిట్టి వేసేవాణ్ణి. అలా దేవుణ్ణితిడితే ఆమెకు తగ్గుతుందని నాఊహ! దేవుణ్ణి, "ఆమె బ్రతుకకపోతే ఏంచేస్తావో మాకు"అని బెదిరించేవాణ్ణి. "కట్టుకాల్చి వాతపెడతా"నని కూడా భయపెట్టాను. నాఆటలు సాగిలేదు దేవుడు నా మాటలకు భయపడలేదు. మాఅమ్మ బాధపడుతూంటే నేను చూడలేక దూరంగా కూర్చుంటే "పెద్దబ్బాయిఎక్కడ" అని దగ్గరకుపిలిచింది. "తమ్ములున్నారు, బాబూ!" అని కంటతడితో చెప్పినప్పుడు నాహృదయం నీరయింది. "చెల్లెలకు ఎటువంటి సంబంధం తెస్తావో!" అన్నప్పుడు నాహృదయం బ్రద్దలయింది. ఆవురుమన్నాను. అమాంతంగా నాజీవితమొక వల్లకాడయింది. ఎడారి అయింది. శూన్యమయింది.

మాఅమ్మను క్రిందపెట్టారు. నేను తమ్ముణ్ణిప్రక్కలోపెట్టుకొని దూరంగా పండుకున్నాను. అందరూ గొల్లుమన్నారు. "ఎందుకు? అన్నయ్యా!" అని నాతమ్ముడు అడిగెను. "వాళ్ళకు పిచ్చిఎత్తింది. వాళ్ళు ఎప్పుడూ అంతే" అన్నాను నారెండో తమ్ముడు ఆడుకుంటూవొచ్చాడు "అమ్మ ఏదిరా?" అన్నాను. వాడు ఆకాశంవైపు చూపించాడు. అందులో నాకు వేదాంత కనుపించినది ఆమె చచ్చిపోలేదు. చచ్చిపోయినది మనము. ఈప్రపంచమంతా చచ్చిపోయింది. ఈచచ్చిన ప్రపంచంలోనుంచి మాఅమ్మ బ్రతికినది.

గుంటూరులో రైలుదిగాను. నన్నెరిగినవారుగాని స్నేహితులుగాని కనబడి "మీ అమ్మకు ఎలాఉన్నది?" అని అడుగుతారేమోనని భయంవేసింది "కూలీ, బాబూ!" "పెట్టెతీసుకొనిరా." "ఎక్కడకు? బాబూ!" "బ్రాడీపేట" "అణా బాబూ!" "బేడఇస్తాను. నాతోరా." నేను పెట్టె కూలివానినెత్తినపెట్టి పరధ్యానంగా పోతున్నాను. వర్షం కురవడానికి ప్రయత్నిస్తూన్నది. సూర్యుడు నాశనమైన చీకట్లో నక్షత్రాలు మెరుస్తున్నాయి. నాకు ఏమీతోచక ఆ కుఱ్ఱవానితో సంభాషణ మొదలుపెట్టాను. "నీకు రోజుకి ఎంతవొస్తుందిరా" "అర్ధణో, అణో వొస్తుందండి" అన్నాడు. "ఏంచేస్తావు?" "కొనుక్కుతింటాను." "ఇంటివద్ద ఇవ్వవూ?" "నాకు అమ్మా, బాబూ లేరండి. ఉంటే అట్లాగే ఇచ్చేవాణ్ణి." "మరి నీకు తిండి ఎలాగురాగడవటం?" "ఇక్కడ ఒకపోర్టరుదగ్గర ఉంటున్నాను. ఎప్పుడూ అతనిదగ్గర పనిచేస్తాను. అతను అన్నంపెడతాడు. రైలువచ్చినప్పుడు కూలీమోస్తాను. ఏఅణోవొస్తే కొనుక్కుతింటాను. రాత్రిపూట రైలుస్టేషన్‌లోనే పండుకుంటాను." అన్నాడు. "ఆహా! ఎంతహాయి బ్రతుకురా?" అనుకున్నాను.